# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 20 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 337 | పేజీలు 08 | వెల : 6/-


## లక్ష్యాల సాధనలో ప్రభుత్వ బ్యాంకులు వెనుకంజ

- రుణాల మంజూరులో మానవీయ కోణముండాలి
- నిరుపేద, మధ్యతరగతికి రుణాలిచ్చేందుకు ముందుకు రావాలి
- బ్యాంకర్లకు పాజిటివ్ దృక్పథం లేకపోతే అభివృద్ధి అసాధ్యం
- దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వ్యవసాయరంగానికి విరివిగా రుణాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఈ కోవలో బ్యాంకర్లు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం 41 రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపముఖ్యమంత్రి 202425 ఆర్థిక సంవత్సరానికి సంబధించిన వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. వివిధ రంగాల కు మొత్తం 633777.48కోట్ల రుణపంపిణీ లక్ష్యాలతో ప్ర ణాళికను విడుదల చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వర రావు తో కలిసి బ్యాంకర్ల వార్షిక రుణ ప్ర ణాళిక ఆవిష్కరణ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. పంట రుణాల కింద రూ.5197.31కోట్లు, వ్యవసాయ అ నుబంధ రంగాలకింద రూ.19239.87కోట్లు రుణపంపి ణీ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో రైతులు పంట రుణాలుగా తీసుకున్న వాటిలో రూ.2లక్షల వరకూ మాఫీపై మంత్రులు బ్యాంకర్లతో చర్చించారు. తెలంగాణ యువ రాష్ట్రం, బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని తెలిపారు. దేశవాసులకే కాదు, యావత్ ప్రపంచానికి తెలంగా ణ పెట్టుబడుల స్వర్గధామం అన్నారు. రాజధానిలో ఔటర్ రింగ్‌రోడ్ , ఎయిర్ పోర్టు, చౌకగా మానవ వనరులు, మం చి వాతావరణం, ఫ్రెండ్లీ గవర్నమెంట్, కాస్మోపాలిటన్ సి టీ, భాషా సమస్య లేదన్నారు. బ్యాంకర్లకు పాజిటివ్ దృ క్పథం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందదన్నారు. కేవలం బడా పారిశ్రామిక వేత్తలకే కాకుండా నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. సామాజిక ఎజెండానే ఇం దిరమ్మ రాజ్యం లక్ష్యమన్నారు. తెలంగాణలో వ్యవసా య ఆధారిత పరిశ్రమల తో పాటు, కోర్ ఇండస్ట్రీ, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇతర క్లస్టర్లు అభివృద్ధి చెందాయి అన్నారు. రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంతో తెలంగాణ రాష్ట్ర రూపు రేఖలు మారిపోనున్నా యన్నారు. అతిపెద్ద రీజినల్ రింగ్ రోడ్డు తో తెలంగాణలో అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఇలా మూడు ప్రాంతాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. లం డన్‌లో థేమ్స్ నదిని అభివృద్ధి చేసినట్టుగా హైదరాబాదులో మూసీ పరివాహక ప్రాంతం అభివృద్ధికి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. పరివాహక ప్రాంతంలో వ్యాపారం విస్తరించనున్నదని వివరించారు. ఓవైపు వ్యవసాయ రంగం, మరోవైపు పారిశ్రామిక రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడుతుందన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. రైతు భరోసా ద్వారా అన్నదాతలకు పెట్టుబడి సాయం సమకూరుస్తున్నామన్నారు. 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు కొన్ని పంటలకు బోనస్ కూడా అందిస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి బాగా పెరిగింది తద్వారా రాష్ట్రంలో ఇథనాల్ పెట్రోలియం ఉత్పత్తులకు కేంద్రం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్రోత్సాహకాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తున్నామని రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టలేదన్నారు. ఇటీవల ఆయిల్ ఫామ్ రైతులకు 100 కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయిల్ ఫామ్ సాగు తెలంగాణ అనుకూలంగా ఉందన్నారు. సూక్ష్మ, పెద్ద తరహా పరిశ్రమలకు బ్యాంకర్లు పెద్ద మొత్తంలో రుణాలు అందించాలి ప్రోత్సహించాలి అన్నారు.

మిగతా 8లో..

## 14 పంటలకు ఎంఎస్పీ

### కేంద్రమంత్రివర్గం ఆమోదం




క్యాబినెట్ వివరాలు వెల్లడిస్తున్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఖరీఫ్ సీజన్‌లో 14 పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని నిర్ణయిస్తూ కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గ సమావేశం జరిగింది. సమావేశ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. వరికి రూ.117 ఎంఎస్పీని పెంచారు. 2023-24లో వరి (కామన్) ధరను రూ. 2,183 నుంచి 2024-25లో రూ. 2,300కి పెంచారు. 2023-24లో వరి గ్రేడ్ ఏ ధరను రూ. 2,203 నుంచి 2024-25లో రూ.2,320కి పెంచారు. జొన్నకు రూ.191 పెంచారు. 2023-24లో జొన్న (హైబ్రిడ్) ధరను రూ. 3,180 నుంచి 2024-25లో రూ. 3,371కి పెంచారు. జొన్న (మల్దండి) ధర రూ.196 పెంచారు. 2023-24లో రూ.3,225 నుంచి 2024-25లో రూ.3,421కి పెంచారు. బజ్రాకు రూ.125 పెంచారు. 2023-24లో బజ్రా ధరను రూ. 2,500 నుంచి 2024-25లో రూ. 2,625కి పెంచారు. రాగులకు రూ. 444 పెంచారు. 2023-24లో ఈ రాగుల ధరను రూ. 3,846 నుంచి 2024-25లో రూ. 4,290కి పెంచారు. మొక్కజొన్నకు రూ.135 పెంచారు. 2023-24లో మొక్కజొన్న ధరను రూ. 2,090 నుంచి 2024-25లో రూ. 2,225కి పెంచారు. కందులుకు రూ. 550 పెంచారు. 2023-24లో కందుల ధరను రూ. 7,000 నుంచి 2024-25లో రూ. 7,550కి పెంచారు. పెసలకు రూ. 124 పెంచారు. 2023-24లో కందుల ధరను రూ. 8,558 నుంచి 2024-25లో రూ. 8,682కి పెంచారు. మినుములకు రూ. 450 పెంచారు. 2023-24లో మినముల ధరను రూ. 6,950 నుంచి 2024-25లో రూ. 7,400కి పెంచారు. వేరుశనగకు రూ.406 పెంచారు. 2023-24లో వేరుశనగ ధరను రూ. 6,377 నుంచి 2024-25లో రూ. 6,783కి పెంచారు. సన్ ఫ్లవర్‌కు రూ.520కి పెంచారు. 2023-24లో సన్‌ఫ్లవర్ ధరను రూ. 6,760 నుంచి 2024-25లో రూ. 7,280కి పెంచారు. సోయాబీన్ (ఎల్లో) రూ.292కి పెంచారు. 2023-24లో సోయాబీన్ (ఎల్లో) ధరను రూ. 4,600 నుంచి 2024-25లో రూ.4,892కి పెంచారు. నువ్వులను రూ.632కి పెంచారు. 2023-24లో నువ్వుల ధరను రూ. 8,635 నుంచి 2024-25లో రూ. 9,267కి పెంచారు. నైజర్ సీడ్ కు రూ.983కి పెంచారు. 2023-24లో నైజర్ సీడ్ ధరను రూ. 7,734 నుంచి 2024-25లో రూ. 8,717కి పెంచారు. పత్తికి రూ.501 ఎంఎస్పీ పెంచారు. 2023-24లో పత్తి (మీడియం) ధరను రూ. 6,620 నుంచి 2024-25లో రూ. 7,121కి పెంచారు. 2023-24లో పత్తి (మంచి క్వాలిటీ) ధరను రూ. 7,020 నుంచి 2024-25లో రూ.7,521కి పెంచారు. ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ల అమలు కోసం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) స్కీమ్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. దేశంలో మొట్టమొదటి ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ఈ పథకం లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు.

సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ”నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్‌హాన్స్‌మెంట్ స్కీమ్ (ఎన్‌ఎఫ్‌ఐఈఎస్)కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్యాంపస్‌లు, ల్యాబ్‌లు, మౌలిక సదుపాయాల పెంపుదల కోసం రూ.2254.43 కోట్ల వ్యయం చేయనుంది. వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 2869.65 కోట్లు అంచనా వ్యయంతో ప్రస్తుతం ఉన్న 3.9 మిలియన్ల ప్రయాణికుల(ఎంపీపీఎ) నుంచి 9.9 ఎంపీపీఎకి విమానాశ్రయం ప్రయాణికుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించనుంది. 'మహారాష్ట్రలోని వధావన్‌లో ఆల్-వెదర్ గ్రీన్‌ఫీల్డ్ డీప్‌డ్రాఫ్ట్ మేజర్ పోర్ట్ అభివృద్ధి'కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పూర్తయితే రూ.76,200 కోట్ల ఓడరేవు ప్రపంచంలోని టాప్ 10 పోర్టులలో ఒకటిగా ఉంటుందని పేర్కొంది.

## వరి మద్దతు ధర పెంపు



**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం వరిధాన్యానికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని క్వింటాలుకు రూ 117 చొప్పున పెంచింది. ఖరీఫ్ సీజన్‌కు పెంచిన ధర 5.38 శాతంగా ఉంది. ఇక సాగు వ్యయంతో పోలిస్తే ఇది ఒక్కటిన్నర శాతం ఎక్కువ. పెంచిన ధరలతో ఇకపై వరి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ 2,300 అవుతుంది. కాగా నాణ్యమైన ఎ గ్రేడ్ వరికి క్వింటాలుకు రూ 2320 ఖరారు అయింది. ఇక ఖరీఫ్ సీజన్‌లోనే ఇతర 14 పంటలకు కూడా కనీస మద్దతు ధరలను పెంచారు. వీటిలో పత్తి ఎంఎస్‌పిని సాధారణ రకానికి క్వింటాలుకు రూ 7,121గా ఖరారు చేశారు. మరో రకానికి ధరను రూ 7521 చేశారు. ఇది ఇంతకు ముందటి ధరలతో పోలిస్తే రూ 510 ఎక్కువ. జొన్నల కనీస మద్దతు ధరను రూ 3371 , రాగులల ధరలను రూ 4290, సజ్జల ధరలను రూ 2625గా ఖరారు చేయగా, మొక్కజొన్న ధరను క్వింటాలుకు రూ 2,225గా నిర్ణయించారు. పప్పు ధాన్యాల మద్దతు ధరలను కూడా పెంచారు. పెసర ధరలను క్వింటాలుకు రూ 8,682, కంది పప్పు ధరను రూ 7550గా , మినపపప్పు ధరను రూ 7400గా నిర్ణయించారు. ఇందులో భాగంగా మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాల వివరాలను ఆ తరువాత సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. పొద్దుతిరుగుడు, పల్లీ మద్దతు ధరలను కూడా పెంచారు. మోడీ ప్రభుత్వం అప్పుడూ ఇప్పుడూ

మిగతా 8లో..

## గెలిచిన ఎమ్మెల్యేను నేను.. ఓడిపోయిన వారికి సలాం చేస్తానంటే ఊరుకునేది లేదు

ఏ హెూదాలో కలెక్టర్, ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు..?

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

2లో..

## నాటు సారా ఘటన.. 25కు చేరిన మృతులు



**వేళచ్చేరి:** తమిళనాడులో నాటు సారా తాగిన ఘటనలో మృతుల సంఖ్య 25కు చేరింది. కళ్లకురిచ్చి జిల్లా కరుణాపురం ప్రాంతంలో మంగళవారం పలువురు సారా తాగి అనారోగ్యానికి గురయ్యారు. వారిలో మరో 60 మంది బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నాటుసారా ఘటనపై తమిళనాడు సీఎం స్టాలిన్ విచారణకు ఆదేశించారు. కల్లకురిచి కలెక్టర్‌పై బదిలీ వేటు వేయడంతో పాటు ఎస్పీని సస్పెండ్ చేశారు.

## ఇక శరవేగంగా త్రిబుల్ ఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

డిసెంబర్‌లోగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి (ఎన్ హెచ్65) విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తామ ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రహదారులపై సమీక్ష అ నంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాం గ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి ఔటర్ రింగ్‌రోడ్డు, ఎయిర్‌పోర్టు వచ్చాయని తెలిపారు. నల్గొండ బైపా స్ రోడ్డు గురించి కేంద్ర మంత్రి గడ్కరీ తో చర్చిం చా. ఆర్‌ఆర్‌ఆర్‌ను కెసిఆర్ ప్రభుత్వం ప ట్టించుకోలేదని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. యు టిలిటీ ఛార్జీలు భరించేందుకు బిఆర్‌ఎస్ ప్రభు త్వం ఇష్టపడలేదని, దీంతో ఆ ప్రాజెక్టు కొంతకాలం ఆగిందన్నారు. యుటిలిటీ ఛార్జీలు భరిస్తామని తాము చె ప్పడంతో మళ్లీ కదలిక వచ్చిందని, ఈసారి రీజినల్ రింగ్ రోడ్డుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. నాగ్‌పూర్ మంచిర్యాల హైవే నిర్మాణం పై కూడా కేంద్రంతో చర్చించామ ని, ఉ ప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడక సాగడంపై మం త్రి ఆరా తీశారు. కాంట్రాక్టర్ వల్లనే ఈ పరిస్థితి వ చ్చిందని అధికారులు చెప్పగా ఈ అంశాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టరును మార్చడం లేదా పనులు వేగవంతం చేయించాలని అధికారులకు సూచించారు. అంబర్‌పేట ఫ్లై ఓవర్ పనులు తుది దశకు చేరాయని, మరో నెల రోజుల్లో ట్రాఫిక్‌కు అనుమతి ఇస్తామని అధికారులు మంత్రికి వివరించారు.







# కుటుంబాలను పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత**

**కుటుంబానికి అండగా ఉంటానంటూ భరోసా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ఏర్గట్ల మండలం లోని తాళ్ల రాంపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కాంగ్రెస్ కార్యకర్త తాటి చెట్టు పై నుంచి కింద పడి మరణించిన బోధస్ గంగాధర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. ఆయన వారితో మాట్లాడుతూ.. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన చిట్యాల సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందినది వారి కుటుంబాన్నీ పరామర్శించారు. నాగేంద్ర నగర్ గ్రామానికి చెందిన ఎస్.కె. జలీల్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరెడ్డి, జడ్పిటిసి రాజేశ్వర్, బ్లాక్ ప్రెసిడెంట్ గంగా ప్రసాద్, సీనియర్ నాయకులు గడ్డం లింగారెడ్డి, జిల్లా జనరల్ సేకరేటరీ రవి రెడ్డి, డిసిసి డెలిగెట్ జీవన్రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మైనార్టీ మండల్ అధ్యక్షుడు మ్యానిర్, లింగారెడ్డి,అవుల దేవన్న, క్యాతం నవీన్, శాంసన్, సంజీవ్ భాను, ఎండి ఆస్ఫాక్, శ్రీను, రఫి, అనిల్, సృజన్, ప్రశాంత్, ఆశిరెడ్డి నరేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూఘర్ నూతన కమిటీని ఏర్పాటు చేస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో శిథిలావస్థకు చేరిన ఉర్దూఘర్ కు పూర్వ వైభవం తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,అకాడమీ డైరెక్టర్,సెక్రటరీ లియాఖత్ హుస్సేన్ లు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్ ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఉర్దూఘర్ మూతపడడానికి గల కారణాలు,శిథిలావస్థకు గల కారణాలను, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రదేశాన్ని అన్యులు ఉపయోగిస్తున్నారనే విషయాన్ని స్థానిక నిర్వాహకులను,రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వెంటనే దీనిపై రెవెన్యూ అధికారి తహసిల్దార్ గంగాధర్ కమిటీకి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.సమస్యను తెలుసుకొని ఉన్నత అధికారులకు సిఫార్సు చేస్తామన్నారు.2007సంవత్సరంలో నియమింపబడ్డ కమిటీ గడువు తీరిపోయిందని, త్వరలో నూతన కమిటీ ని నియమించడం జరుగుతుందన్నారు.ఏదైతే ఉర్దూఘర్ యొక్క ముఖ్య ఉద్దేశం పేద మైనారిటీల పెళ్లిలు, మిగతా కార్యక్రమాలపై ఫంక్షన్ హాలుగా ఉపయోగపడేదో ఆ విధంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ సందర్శనలో ఉర్దూ అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పాషా, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్, కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి,మీర్ నజీర్ అలీ,ఇమ్రాన్,శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు,అధికార ప్రతినిధి ప్రమోద్, నవీన్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డీవీకే వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విప్లవోద్యమ నేత ప్రజాపంతా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డి. వి. కృష్ణ 2వ వర్ధంతి సభ కరపత్రాలను సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లీలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ డీవీకే అలుపెరగని యోధుడని, ఎన్నో రాజకీయ దాడులను భీకరంగా ఎదుర్కొన్నారని తెలిపారు. తను నమ్మిన విధానాలపై, సిద్ధాంతంపై నిలబడ్డారన్నారు. ముఠా తత్వంలోనికి పార్టీని దిగజార్చినా, దానినుంచి బయట పడటానికి ఓపిగ్గా కృషి చేశారన్నారు. అత్యంత నిజాయితీగా, ఆదర్శవంతంగా జీవితంలో రాజకీయాలలో విలువైన కమ్యూనిస్టు విప్లవకారునిగా నిలిచిన వ్యక్తి కామ్రేడ్ డీవీకే అని అన్నారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే కామ్రేడ్ డీవీకే 2వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని విప్లవ అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ సహాయ కార్యదర్శి సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు బి. కిషన్, డిచ్ పల్లి మండల కార్యదర్శి బి. మురళి, మోపాల్ మండల కార్యదర్శి డి. గంగమల్లు, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, డివిజన్ నాయకులు గంగారం, భాస్కర స్వామి, గంగాధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన ఎమ్మెల్యేను నేను.. ఓడిపోయిన వారికి సలాం చేస్తానంటే ఊరుకునేది లేదు

**ఏ హెూదాలో కలెక్టర్, ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు..?**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్ అలీ ఏ హెూదాలో కలెక్టర్ కేబిన్ లో కలెక్టర్, ఉన్నత అధికారులతో కలిసి సమీక్షా నిర్వహించరని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గొప్ప ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దానిని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థివా జిల్లా మంత్రి అనుకుంటున్నావా, అధికారం ఉందనే అహంకారామా అని మండిపడ్డారు. సొంత జిల్లా కామారెడ్డిలో చెల్లని రూపాయ ఇక్కడ చెల్లుతుందని టికెట్ ఇస్తే నా ఇందూర్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టింది సరిపోలేదా.. మళ్లి ఇక్కడికి ఏ మొఖం పెట్టుకొని వస్తున్నావ్ షబ్బీర్ అలీ అని ఏద్దేవా చేసారు. షబ్బీర్ అలీకి ఇందూర్ అర్బన్ ప్రజల పైన నిజమైన ప్రేమ ఉంటే అర్బన్ లో అనేక సమస్యలు ఉన్నాయని, పేదోనికి ఉండటానికి ఇల్లు కూడా లేదు, కట్టిన డబుల్ బెడ్ రూమ్స్ వృధాగా పడి ఉన్నాయి, కొత్త రేషన్ కార్డులు లేవని, పెన్షన్ లేవని, రోడ్స్, డ్రైనేజ్ సరిగా లేవని, ఇచ్చిన గ్యారంటీలు దరఖాస్తులకే పరిమితం అయ్యాయని గుర్తు చేశారు. దమ్ముంటే వందరోజుల్లో అమలు చేస్తా అన్న ఆరు గ్యారంటీలు అమలుచెయాలని సవాలు వేశారు. కొద్ది రోజుల క్రితమే అర్బన్ సమస్యల పైన సచివాలయంలో సంబంధిత మంత్రులకు వినతిపత్రాల ద్వారా ప్రతిపాదించినట్లు తెలిపారు. వాటికి ఎటువంటి చర్యలులేవని కాంగ్రెస్ వాళ్ళు అడ్డగోలు కమీషన్లు వసులు చేయడానికి, భూ కబ్జాలు చేయడానికి, అధికారులను భయభ్రాంతులకు గురి చేయడానికి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే నేనే అని ఓడిపోయినోనికి గులాం చేస్తా అంటే ఊరుకోను అని జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగనికి అందరికి మీడియా ముఖంగా హెచ్చరించారు. ఇందూర్ నగరం చాలా ప్రశాంతంగా ఉంది, ఓ వర్గానికి కొమ్ముకాస్తే మరో భైన్సా చేస్తా అంటే చూస్తూ ఊరుకోము అని హెచ్చరించారు. ఇందూర్ నగరంలో రాబోయే రోజుల్లో ఎటువంటి అవంఛనీయ సంఘటనలు జరిగినా షబ్బీర్ అలీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇప్పటికే అన్ని శాఖలలో కమీషన్ ఫైరవీలు కాంగ్రెసోల్లు మొదలు పెట్టారని ఆరోపించారు. అధికారులు చట్టభద్ధంగా నడుచుకోపోతే వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. షబ్బీర్ అలీ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల తరుపు ప్రభుత్వ సలహాదారుడని ఇక్కడ శాసన, పరిపాలన విషయాలలో జోక్యం చేసుకుంటే ఊరుకోమని, ఎమ్మెల్యేగా ప్రోటోకాల్ వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాలం రాజు, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సాదుల సాయి వర్ధన్, సుంకరి నారాయణ, ప్రభాకర్, ముత్యాలు, బిజెపి జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు ఖైజార్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, రోషన్ లాల్ బోర, పుట్ట వీరేందర్, నాయకులు బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, పల్నాటి కార్తీక్, విశ్వ సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిత్యం సేవ చేసే గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రజల పక్షాన ఉంటూ.. ప్రజల సంక్షేమం కోరుతూ.. నిత్యం ప్రజలకు సేవ చేసే గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి ఎల్లప్పుడు ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉంటుందని, మానవత్వం కలిగిన వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారతదేశం మొత్తం పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని పేద పిల్లలకు విద్యకు ఉపయోగపడే విధంగా స్కూల్, డ్రెస్సులు గాని పుస్తకాలు గాని పంపిణీ చేయాలని రాహుల్ గాంధీ సందేశం పంపారని ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఆయన పంపిన సందేశాన్ని పాటించాలని షబ్బీర్ అలీ సూచించారు. అదేవిధంగా బిజెపి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొంత లాభాల కోసమే పనిచేస్తున్నారని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి దేశంలో అత్యధికంగా పుంజుకుందని, 400 పైగా సీట్లను గెలిచి ఇష్టానుసారంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూసిన బిజెపికి 300 కూడా రాకుండా చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని గుర్తు చేశారు. బిజెపి ప్రజలకు చేసిన మోసాలను బయటపెట్టడానికి ఆయన ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాహెర్ బిన్ హందం, గడుగు గంగాధర్, ఆకుల లలిత, కేశ వేణు, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, రత్నాకర్, జావేద్ అక్రమ్, డిల్లి భక్తవత్సలం, నయీం ఫర్హాన్, రామ్ భూపాల్, సంతోష్, రాజ నరేందర్, విపుల్ గౌడ్, రేవతి, చంద్ర కల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులతో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ భేటీ

**జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ**

**తీరుతెన్నుల వివరాల సేకరణ**

**సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఫోన్లో సంప్రదించి ప్రతిష్టంభన**

**తొలగిపోయేలా చొరవ**

**ఇతర అంశాలపై చర్చించి అధికారులకు కీలక సూచనలు చేసిన షబ్బీర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో భేటీ అయ్యారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన ఈ భేటీ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పలు అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.ప్రధానంగా జిల్లాలోని ఆయా మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరా,భూగర్భ డ్రైనేజీ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు.అమృత్ పథకం కింద చేపట్టాల్సి ఉన్న మంచి నీటి సరఫరా,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి కొంత ప్రతిష్టంభన నెలకొని ఉందని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తేగా,ఆయన తక్షణమే స్పందించారు. అప్పటి కప్పుడే ఫోన్లో సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ను సంప్రదించి, ప్రతి ష్టంభన తొలగిపోయేలా చొరవ చూపారు.అమృత్ పథకం పనులకు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు మంజూరు చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు.దీంతో మున్సిపల్ పట్టణాల్లో తాగునీరు,యూజీడీ వ్యవస్థను మెరుగుపరిచే పనులు త్వరలోనే ప్రారంభం అయ్యేందుకు ఆస్కారం ఏర్పడింది.ఇతర పలు అంశాలపై కూడా ప్రభుత్వ సల హాదారు, అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ భేటీలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు అజ్మీర రాంజీ

**ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు కిషన్, శేఖర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న క్లాస్ 4 ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర రాంజీ గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. ఆయన హఠాత్ మరణాన్ని చింతిస్తూ రాంజీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు టీఎన్జీవోస్ పక్షాన అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, నేతికుంట శేఖర్ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో తరఫున రాంజీ చురుకైన పాత్ర పోషించడమే కాకుండా టిఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఆయన చురుకుగా పాల్గొనేవారు. ఈ సందర్భంగా అంతిమ సంస్కారాల నిమిత్తం వారి స్వగ్రామమైన కోటగిరి మండలం జల్లపల్లి గ్రామానికి టీఎన్జీవోస్ పక్షాన అంత్యక్రియలకు హాజరై, రాంజీ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం అందించారు. ఎంప్లాయ్ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ తోపాటు ఈ కార్యక్రమంలో ఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు, నాలుగో తరగతి ఉద్యోగులు అధిక సంఖ్యలో చేరుకొని అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేశానికి సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడ్ల రాజిరెడ్డి, మద్దూరి రవి, సుదర్శన్, మండల వైద్యాధికారి హే మియా, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌర స్తాలో పట్టణ అధ్యక్షులు పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ముందుగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్లు గౌసుద్దీన్, ఎల్లం, నాయకులు దాము, మీర్ నజీర్ అలీ,ధూప్ సింగ్, అబ్దుల్లా, హరికాంత్ చారి, నవీన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
20-06-2023


# వాహనదారుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న రోడ్ కాంట్రాక్టర్





**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

సాలూర మండల కేంద్రం నుండి బైంసా వరకు రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయి. రోడ్డు నిర్మాణ పనుల సమయంలో కాంట్రాక్టర్ ప్రమాద సూచిక బోర్డులను పెట్టాల్సి ఉంది. అయినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి సూచిక బోర్డులను ఏర్పాటు చేయకుండా కనీస జాగ్రత్తలు తీసు కోకుండా వాహనదారుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. మంగళవారం సాలూర శివారులో రోడ్డుపై డస్ట్ కుప్పలను వేశారు. అక్కడ ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో బోధన్ వైపు నుండి సాలూర వైపు బైక్ పై వెళ్తున్న రమేష్ అనే యువకుడు రాత్రి డస్ట్ కుప్పలు ఏర్పడక పోవడంతో కుప్పలపై నుండి పడి తలకు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన మరో అర గంటలోనే తగ్గెల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తి అక్కడే పడగా తలకు తీవ్ర గాయాలయి చెవిలో నుండి రక్తం స్రావం కావడం జరిగింది. స్థానికులు గమనించి వెంటనే వారిని బోధన్ ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. విషయం తెలుసుకున్న మీడియా అక్కడికి చేరుకోవడంతో అప్రమత్తమైన కాంట్రాక్టర్ వెంటనే డస్ట్ కుప్పలను లెవల్ చేయించాడు. బాధితుల బంధువులు,బాధితుడు రమేష్ నిర్లక్ష్యం వహించిన రోడ్డు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నులిపురుగుల నివారణపై అవగాహన ర్యాలీ...




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఈ నెల 20 నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ తో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు గ్రామాల్లో వీధుల గుండా స్టూడెంట్స్ ర్యాలీ నిర్వహించారు. నులిపురుగుల వల్ల జరిగే అనారోగ్య సమస్యలు ప్రజలకు వివరించారు. 19సంవత్సరాల లోపు వయసున్న ప్రతీ ఒక్కరూ ఈనెల 20డీవార్మింగ్‌పటిాబ్లెట్లు వేసుకోవాలని నినాదాలు చేశారు. నులిపురుగుల వలన కలిగే అనర్థాలు, వాటిని అరికట్టడం వంటి విషయాలను వివరిస్తూ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూళ్ల టీచర్లు,ఆశాలు, వైద్య సిబ్బంది, ఆశాలు, సెక్రెటరీలు తదితరులు,పాల్గొన్నారు.

# విఠలేశ్వర పెట్టాలని వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్**





మాక్లూర్ మండల ముల్లంగి,బొంకన్ పల్లి, రెండు గ్రామాలకు చెందిన ఇరగషన్ లిఫ్ట్ కు, విఠలేశ్వర పేరు పెట్టాలని, ముల్లంగి గ్రాస్తులు,జిల్లాపరిషద్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు కు, వినతిపత్రం అందించారు. ఈ విషయమై ప్రజలకోరికమేరా ఇదే పేరు పెట్టించాడానికి, శానుకూలంగా స్పందించినట్లు ముల్లంగి గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమములో శ్యాం రావు, ముల్లంగి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాయిలు,రమణగౌడ్, పాల్గొన్నారు. అలాగే బొంకన్ పల్లి గ్రామంలో ఆదర్శ పాఠశాలను పరిలించి,బాలబాలికలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో జెడ్పి ఛైర్మెన్ విఠల్ రావు తోపాటు, ఎం పి డిఒ శ్రీమతి జె. క్రాంతి,గొటుముకుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సచితానందం, ముల్లంగి పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సంగమేశ్వర్,బొంకన్ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు,స్థానిక ఎంపీటీసీ పూజిత,పి హెచ్ సి సిబ్బంది,పజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ఎల్ఓసి కోసం
# హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదు

**అన్ని సమస్యలు విన్నవించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం**


**ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాలావరకు పూర్తి చేశాం**

**మిగతా అభివృద్ధి పనులకు కొంత సమయం పడుతుంది**

**ఇకనుంచి పూర్తి స్థాయిలో ప్రజా పాలన పైనే దృష్టి**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**అట్టహాసంగా క్యాంపు కార్యాలయం ప్రారంభం**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు అనారోగ్యంతో చికిత్స కోసం ఆరోగ్యశ్రీ ద్వారా అందించే ఎల్ఓసిల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలోనే పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ అర్బన్,జిల్లా ప్రజల సౌకర్యార్థం నిజామాబాద్ అర్బన్ పరిధిలోని మారుతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,పట్టణ ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి, వినత పత్రం ఇవ్వడానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కానీ ఎల్ వో సి ల గురించి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడి నుంచే వారికి సేవలు అందించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రేషన్ కార్డుల గురించి కానీ కొత్త పెన్షన్లు కానీ ఇందిరమ్మ ఇల్లు, తమ వాడలో నీటి సమస్య, రోడ్డు సమస్య, సానిటరీ సమస్య ఎలాంటి సమస్య ఉన్న ఇక్కడి నుంచి పరిష్కరించుకోవడానికి ఎంతగానో పనిచేస్తుందని సూచించారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాలా వరకు పూర్తి చేసాము, పార్లమెంట్ ఎన్నికల వలన మరికొన్ని హామీలు అమలు చేయడానికి కొంచెం సమయం పడుతుందని వివరించారు. ఇక నుంచి పూర్తిస్థాయిలో ప్రజా పాలనపై ప్రభుత్వం దృష్టి సారించి ఉందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా నూతనంగా క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు, నరాల రత్నాకర్, కార్పొరేటర్ ఖుద్దూస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బడిబాటపై కలెక్టర్ పాట



**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**



సొంతగా రాసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పలువురి ప్రశంసలు సర్కారు బడి పై ప్రేమ, పేద పిల్లల చదువులపై మక్కువ మంత్రి కొండా సురేఖ, నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ స్థానిక నర్సాపూర్ నియోజకవర్గంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బుదవారం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి లు కళ్యాణ లక్ష్మి,షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో మెదక్ జిల్లా కలెక్టర్ తన స్వహస్తాలతో రాసిన చిట్టి.. పోట్టి అడుగులు అనే పాటను ఆవిష్కరించారు. సర్కారు బడి పై ప్రేమ, పేద పిల్లల పై మక్కువ తో ఈ పాట స్వయంగా రాసి, కూర్పు చేసి,ట్యూన్స్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను అభినందించారు. ఈ వినూత్న గా రాసిన పాటను ప్రజలు పిల్లలు తప్పకుండా ఆదరిస్తారని, మెదక్ కలెక్టర్ ఒక గొప్ప ఆశయం కోసం పరితపిస్తున్నడని అది తప్పక నెరవేరుతుందని. ఈ పాట ద్వారా ప్రజల్లో మంచి చైతన్యం కల్పించారని ,తల్లి తండ్రుల వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిపిస్తారని అన్నారు.

# బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుంది





**రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగు వేస్తుంది ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి మెదక్ జిల్లా కుల్చారం మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు అందజేసిన రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్థానిక శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యతోనే అంతరాలు పోవాలని, ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. చదువును కొనకండి, చదువుకోండని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. . విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమైన మొదటి రోజే రాష్ట్రంలో ఎన్నడు జరగని విధంగా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, యూనిఫామ్ లు విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రికి విద్యాశాఖ విద్యా పట్ల ఉన్న ఆసిక్తి నిదర్శనమని అన్నారు. అనంతరం మంత్రి, స్థానిక శాసనసభ్యులు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య, పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసామన్నారు మహిళ సంఘాలచే కుట్టించిన ఏకారుప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పాఠశాలల అభివృద్ధి పనులలో నేను అనుకున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో 90 శాతం పనులు పూర్తయినాయని, వారంలోగా వంద శాతం పుర్తవుతాయని అన్నారు. నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. అనంతరం కుల్చారం మండలంలో 120,00 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్తు భవనాన్ని ప్రారంభించారు. పోతంశెట్టిపల్లి గ్రామం నందు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించుటకు 250,00 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మహిళాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ**





**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

మహిళల అభ్యున్నతే ప్రభుత్వా లక్ష్యం అని ,పేద ఆడ పిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి అని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు. నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల యొక్క వివాహం ఇకపై కుటుంటానికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం, షాది ముబారక్ పథకం అని గొప్ప పథకాన్ని అమలు చేస్తుందని,ఈ పథకం కొన్ని అర్హత ప్రమాణాలతో పెళ్లి సందర్భంగా వదువుకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఇట్టి నగదు ప్రోత్సాహకు వదువు తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయ బడుతుంది,తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగు తుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేద,ముస్లిం మైనారిటీ కుటుంబాల వదువుల ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18 ఏళ్లు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ పథకములకు దరఖాస్తు చేసుకోవచని ,ఇది బాల్య వివాహాలను నిర్మూలించడానికి, బాలికలలో అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళలు సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతారాన్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 100116/- ఆర్థిక సహాయం లబ్ది పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ,రాజకీయ నాయకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఒకే న్యాయం జరగాలి...!

ఒకే వర్గానికి కొమ్ము కస్తే సహించేది లేదు.

మెదక్ ఎంపీ రఘునందన్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్‌లో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు ఒకవర్గంపైనే చర్యలు తీసుకోవడం మంచిది కాదని, చట్టం ముందు అందరూ సమానులే నని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నా రు. బక్రీద్‌కు ముందురోజు మెదక్ పట్టణంలో జరిగిన ఘటనలో అరెస్ట్ అయి మెదక్ సబ్ జైలులో ఉన్న ఒకవర్గం వారిని బీజేపీ నాయకులు ములాఖత్ ద్వారా మంగళవారం కలిశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ.. మెదక్‌లో జరిగిన ఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 11గంటలకు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసి అలర్ట్ చేసినా పోలీసులు సరిగ్గా స్పందించలేదన్నారు. అచేతనావస్థలో పోలీస్ శాఖ ఉండిపోయిందని విమర్శించారు. ఈ ఘటనలో పోలీసులు ఒకవర్గానికి కొమ్ము కాస్తే సహించేది లేదన్నారు. చట్ట ప్రకారం, న్యాయ ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్‌శాఖకు ఎంపీ సూచించారు. అనంతరం మెదక్ ఎస్పీని కలిసి జరిగిన ఘటనలపై ఫిర్యాదు చేశారు.

## పెరిగిన టమాట ధర.. కోటీశ్వరుడైన రైతు..!

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

టమోటా ధరలు మరోసారి వేడెక్కాయి. సోమవారం జహీరాబాద్‌లో కిలో టమాటా రూ.100కి, ఖమ్మంలో రూ.100కి చేరుకోగా, ఆదివారం కిలో టమాటా రూ.80కి విక్రయిస్తున్నారు. కేవలం టమోటా మాత్రమే కాదు, ఉల్లిపాయలు, నిత్యావసర వస్తువులతో సహా ఇతర కూరగాయల ధరలు రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్నాయి. మెదక్ జిల్లాలో జూన్ మొదటి వారంలో రూ.30కి అమ్మిన టమోటా ధర వివిధ కూరగాయల మార్కెట్లలో రూ.80 నుంచి రూ.100 వరకు పలికింది. సాధారణంగా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని మార్కెట్‌లకు స్థానిక రైతుల నుంచి, అలాగే హైదరాబాద్‌లోని బోయినపల్లి, సిద్దిపేట జిల్లాలోని వంటిమామిడి మార్కెట్‌ల నుంచి కూడా టమోటాలు వస్తాయి. అయితే గత నెలలతో పోలిస్తే ఇక్కడి మార్కెట్లకు వచ్చే టమోటా క్వాంటిటీ తగ్గింది. మరోవైపు, 15 రోజుల క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.25 వరకు అమ్ముడుబోయిన ఉల్లి ధర ప్రస్తుతం రూ.50 నుంచి రూ.60కి చేరగా, బెండకాయ ధరలు కూడా కిలో రూ.80 నుంచి రూ. 100 కి చేరింది. మార్కెట్‌లో సరఫరా కొరత కారణంగా కూరగాయల ధరలు పెరిగినట్లు మార్కెట్ యాజమాన్యాలు వెల్లడిస్తున్నాయి. కరీంనగర్‌లోనూ ఒక్కరోజులోనే రూ.20 పెరిగిన టమోటా కిలో రూ.100కి అమ్ముతున్నారు. సోమవారం కిలో రూ.80కి లభించే టమోటా మంగళవారం నాటికి మరో రూ.20 పెరిగి సెంచరీ కొట్టింది. సాధారణంగా ఇక్కడ టమాట కిలో రూ.20 నుంచి రూ.40 వరకు అమ్ముతారు. స్థానికంగా పండించిన పంటలు అందుబాటులో లేకపోవడమే ధరలు పెరగడానికి ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. జిల్లాలో వడగళ్ల వానలు, అకాల వర్షాల కారణంగా కూరగాయల తోటలు దెబ్బతినడం, ఆ తర్వాత పంటపై విపరీతమైన ఉష్ణోగ్రతల ప్రభావం.. ఇవన్నీ దిగుబడిపై ప్రభావం చూపాయని రైతులు చెబుతున్నారు. టమోటాలు అమ్మి కోటీశ్వరుడైన మహిపాల్ టిప్స్:గతేడాది టమాటా అమ్మి కోట్లకు పడగలెత్తిన మెదక్ జిల్లా బాన్సువాడ మండలం కౌడిపల్లికి చెందిన రైతు మహిపాల్‌రెడ్డి అందరికీ గుర్తుండే ఉంటారు. ఆయన టమోటాలు కొరత ఉన్న సమయంలో టమోటాలు కిలో రూ.200 లెక్కన అమ్మి నెల రోజుల్లోనే అక్షరాల కోటి ఎనభై లక్షలు సంపాదించాడు. ఆయనకి ఉన్న నలభై ఎకరాల్లో ఎనిమిది ఎకరాల్లో కేవలం టమోటా పంట మాత్రమే సాగు చేశాడు. అయితే మార్కెట్ లో కొరత ఉండే సమయానికి టమోటా పంట చేతికి అందొచ్చేలా ఆయన పంటని సాగు చేయడమే అధిక





లాభాలు రావడానికి కారణమని మీడియాకి తెలిపాడు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ఆయన 30 ఎకరాల్లో టమోటా పంట సాగు విస్తీర్ణం పెంచాడు. విత్తనాలు కొనుగోలు చేయడం నుంచి కూలీలు, పైర్లు, ఎరువులు, పురుగుమందులు, ఇతరత్రా వరకు రైతులు ప్రతి ఎకరా పంటకు దాదాపు రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందన్నారు. సాధారణంగా వానాకాలం, చలికాలంలో రైతులు ఎకరం టమోటా పంటపై రూ.2 లక్షల లోపు పెట్టుబడి పెడతారు. అయితే వానాకాలం, చలికాలంలో ఎకరాకు 35 టన్నుల దిగుబడి వస్తే ఈ కాలంలో దిగుబడి 15 నుంచి 17 టన్నుల వరకు ఉంటుందన్నారు. కానీ అధిక ధరలు ఉంటాయి కాబట్టి పంట దిగుబడి తగ్గినా నష్టం ఉండదన్నారు. ఎండవేడిమి నుంచి పంటను కాపాడుకోవడానికి షేడ్ నెట్ లేకపోతే పంట పూలు రాలిపోయేవి. 30 నుండి 45 రోజుల పంటను ఇచ్చే మెజారిటీ కూరగాయల పంటల మాదిరిగా కాకుండా, టమోటాలు 70 రోజుల తర్వాత దిగుబడిని ఇవ్వడం ప్రారంభిస్తాయి. 90 రోజుల తర్వాత గరిష్ట స్థాయికి చేరుకుంటాయి అన్నారు. ఇక ఎండాకాలం తర్వాత, వానాకాలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటను తట్టుకోవాల్సిన అవసరం ఉందని మహిపాల్ రెడ్డి తెలిపారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ గా గజం స్వప్న శ్రవణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం

వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రైనర్గా గజం స్వప్న శ్రవణ్ కుమార్ ఎంపిక అయ్యారు. గత 45 రోజులుగా ఆన్లైన్ జూమ్ ప్లాట్ ఫామ్ లో ఇంపాక్ట్ ఫౌండేషన్ స్ఫూర్తి నిర్వహించిన ఆన్లైన్ ట్రైనింగ్ లో పాల్గొని శని ఆదివారాల్లో హైదరాబాదులో ప్రముఖ హోటల్ మినర్వా లో నిర్వహించిన టి టి డబ్ల్యూ ఎస్ క్రింద ట్రైనర్ వర్క్ షాపుల్లో పాల్గొని ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ప్రొఫెసర్ విశ్వనాథ్ చేతుల మీదుగా ఉత్తమ శిక్షణ సర్టిఫికెట్ అందుకున్న గజం స్వప్న శ్రవణ్ కుమార్ జరిగిన వర్క్ షాప్ లో డైరెక్టర్ ఇంపాక్ట్ ఫౌండేషన్ శ్యామ్ రాథోడ్ మెంటర్స్ హైమావతి వెంకటేశ్ ప్రసాద్ ప్రముఖ దాదాపు 22 మంది ప్రముఖ వ్యక్తులు పాల్గొని శిక్షలకు ట్రైనింగ్ ఇచ్చారు వర్క్ షాప్ లో ప్రత్యేక ప్రతిభగ కనువారిచ్చి గజం స్వప్న శ్రవణ్ ఉత్తమ శిష్యురాలుగా సర్టిఫికెట్ అందుకున్నారు న్యూజిలాండలో ఉన్న బ్యాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు జూమ్ ప్లాట్ఫామ్ వేదికగా గజం స్వప్న శ్రవణ్ కుమారును అభినందించారు.

## నూలిపురుగుల నివారణ పై అవగాహన, ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

కల్లెడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల, వివిధగ్రామాలలో నూలిపురుగులు నివారణ దినోత్సవం (జూన్ 20) సందర్భముగా,నూలిపురుగుల నివారణ పై ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. 1వ సంవత్సరం వయస్సు కలిగిన నుండి, 19 సంత్సరాల వయస్సు కలిగిన వారందరు ఆల్బండజోల్ మాత్రలు తప్పకవాడాలని, కల్లెడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ప్రకాష్ కుమార్, విస్తీర్ణధికారి ప్రవీన్ రెడ్డి, తెలియజేషారు. కార్య క్రమములో, వీరితోపాటు ఆశాలు, అంగన్ వాడిటీచర్ లు, ఆరోగ్యాసిబ్బంది,పాల్గొన్నారు.

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బోర్డ్‌ను రద్దు చేయాలి



24 లక్షల నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

విద్యార్థులకు న్యాయం చేయని పక్షంలో ఎంపీ అరవింద్

ఇంటి ముట్టడికి వెనకాడబోము

మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నీట్ విద్యార్థులతో భారీ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బోర్డును రద్దుచేసి 24 లక్షల నీటి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఎస్యుఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఏఐపిఎస్యు, పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ అధ్వర్యంలో స్థానికి రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నీట్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బానోత్ రఘురామ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధీనం లో నడుస్తున్న %చీూ% బోర్డ్ ను వెంటనే రద్దు చేసి సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పెదవి విప్పి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కేంద్రం రాష్ట్రాల స్వయంప్రతిపత్తి నీ కాపాడి నీట్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాల చే నిర్వహించాలని అన్నారు. అదే విధంగా కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించి రీ - ఎగ్జామ్ నూ నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా తప్పు చేసిన కోచింగ్ సెంటర్ల పై శాశ్వతంగా నిషేధించి పేపర్ లీకేజీ లకు పాల్పడిన వారిని చట్ట పరంగా శిక్షించాలని అన్నారు. బాధిత నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే బీజేపీ పాలిత ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి ముట్టడికి వెనకడం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కార్క గణేశ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్, జన్నారపు రాజేశ్వర్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, నాయకులు దీపిక, కుషాల్, గణేష్, సాయి, సందీప్, చోటు, టోకు, ప్రిన్స్, నిఖిల్, అనిల్, మమత తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం సాధారణ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మునిసిపల్ చైర్పర్సన్ జంగం గంగాధర్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో కౌన్సిల్ సభ్యులందరు పట్టణాభివృద్ధి, వివిధ అంశములపై చర్చించి ఆమోదము తెలిపినారు, ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి కమిషనర్బి. శ్రీహరి రాజు , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మిషన్ భగీరథ ఏఈ, ఎలెక్ట్రిసిటీ ఏఈ, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు

ప్రథమ, ద్వితీయ స్థానాల విజేతలకు రాష్ట్రస్థాయికి అవకాశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలు విజయవంతంగా ముగిశాయి. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి వాసు, కె. వి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మోపాల్ లోని ఫిట్నెస్ ఇండోర్ స్టేడియంలో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో భాగంగా అండర్ 15, అండర్ 17, అండర్ 19 వయోపరిమితులతో బాల బాలికలతో పాటు మహిళా పురుషులకు వేరువేరుగా డబుల్స్, సింగిల్స్ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. అంతేకాకుండా ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు అసోసియేషన్ సెక్రెటరీ కె. వి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఎం. సాయి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, జయప్రకాష్, నరసింహ పాల్గొన్నారు.

## ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు మానవత్వానికి నిదర్శనం



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ధర్మారం (యం) గ్రామంలోని మెటాడి రెడ్డి సంఘంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, యాదగిరి, సుజాత సూర్య రాజ్, కూమార్ రెడ్డి, రాజేశ్ శర్మ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవత్వానికి నిలువుటద్దం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అని, వారు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి మనసుని కదలిస్తాయని అన్నారు. రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ఈ సంస్థ ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మనమంతా భాగస్వామ్యం అవడం అభినందనీయమన్నారు. వీరు చేసే సేవా కార్యక్రమాల్లో అనాధ శవాలకి అంత్యక్రియలు, మతిస్థిమితం లేని విదివంచితులకు సపర్యసేవలు ఎవరు చేయలేని సేవలని కోనియాడారు. ఈ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తన జీవితాన్నే ఈ సేవకు అంకితం చేయడం గోప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం, ఇందూరు యువత నిజామాబాద్ రూరల్ మండల కమిటి సభ్యులు అనిల్, నవనాథ్, రాజు, ప్రతాప్, వినోద్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులోని శ్రీ కొచ్చేరి మైసమ్మ దేవాలయం దగ్గర కోటి 60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహం,40 లక్షల రూపాయలతో వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి,మాజీ మంత్రి,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఆయన వెంటబాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు, ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
20-06-2023


## బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
పార్లమెంట్ ఎలక్షన్ కన్నా ముందు వచ్చి కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి లీడ్ తెచ్చారని వస్తారా.పార్లమెంట్ ఎలక్షన్ కన్నా ముందు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వాళ్లంతా దొంగలు అని అన్న పోచారం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఈ దొంగల ముఠాకి లీడర్ అవ్వడానికి వస్తానంటున్నావా లేకపోతే ఏం అవడానికి వస్తావు. తిమ్మాపూర్ ఆలయ పున ప్రారంభించినప్పుడు అప్పటి ముఖ్యమంత్రికి కేసీఆర్ ఇచ్చిన మాటను మీరు మర్చిపోయారా ఈ సందర్భంగా గుర్తు చేశారు. నా ప్రాణం ఉన్నంతవరకు నేను మీతోనే ఉంటాను. నా బాన్సువాడ నియోజకవర్గానికి అభివృద్ధికి సహకరించిన మీతోనే నా చివరి శ్వాస వరకు ఉంటాను అని అన్నారు అది మర్చిపోయారా. పత్రిక ముఖాన వస్తున్న కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారు అనే విషయాన్ని మీరు ఎందుకు ఖండిస్తలేరు అని మేము ప్రశ్నిస్తున్న. నిజంగా కాంగ్రెస్ పార్టీని అంటే చిత్తశుద్ధి ఉంటే ఎంపీ ఎలక్షన్ల కన్నా ముందు వచ్చి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారి మెజార్టీతో గెలిపించేవారు. మీ స్వార్థం కోసం కే పార్టీలో జాయిన్ అవుతాం అనుకుంటున్నారు. బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి గారు 1983 లో కాంగ్రెస్ లో ఉండి పదవులు అనుభవించి తర్వాత టిడిపి లో చేరి పదవులు ,అధికారం అనుభవించి 2011లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరి పదవులు అధికారం అనుభవించి ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కావడం తో ఈయన కు అధికారం పదవి లేకపోయే సరికి అల్లాడిపోతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఖబడ్దార్. మీరు నియోజకవర్గం లో ఎవ్వరికీ ముందుకు పోనివ్వకుండా అడ్డుకున్నారు.కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి అర్హత లేదు. రానివ్వము అని మా మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తల సాక్షిగా చెబుతున్నాను అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సమీక్ష

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సమీక్ష నిర్వహించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్ లో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లను అధికారులు తనిఖీ చేసి వసతి గృహాలలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజరు శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు నిర్దేశించిన మెనూ మేరకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తుండడంతో పాటు వసతి గదులు, స్టడీ రూమ్‌లు, స్నానపు గదులు, ఎలక్ట్రిసిటీ, వానాకాలం కావున చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రతపై పర్యవేక్షించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా అధికారులు క్రింది స్థాయి సిబ్బందితో పని చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ డి.డి ఎర్రయ్య, సి.పి.ఓ సుబ్బారావు,ఎస్.సి, బి.సి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు బాలరాజు, నరసింహస్వామి, శ్రీనివాసరావు, ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డి.ఈ.ఓ రామారావు, జి.సి.జి.డి.ఓ విజయకుమారి, డి.సి.ఓ జయశ్రీ, అనిత పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
బాన్సువాడ డివిజన్ పరిధిలోని నస్రుల్లాబాద్ మండల అధ్యక్షులు నందు పటేల్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశ ముఖ్య ఉద్దేశం వివిధ దినపత్రికలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను పోచారం ఖండించకపోవడం వల్ల వివిధ మాధ్యమాల్లో వచ్చిన వార్తలు నిజమని పోచారం మాకు వద్దు అని మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కమిటీలుతీర్మానం చేయడంజరిగింది. ఇట్టి తీర్మానాలను మండల కాంగ్రెస్ పార్టీ ఆమోదించడం జరిగింది. పోచారం దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు.కార్యకర్తలు,నాయకులు, పాల్గొన్నారు.

# మియాపూర్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**చిన్నారి బానోత్ వసంతను దారుణంగా హత్య చేసిన కన్న తండ్రిని కఠినంగా శిక్షించాలి... బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్...**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
మియాపూర్ నడిగడ్డ తండా లో మైనర్ బాలిక బానోతు వసంత అదృశ్యము హత్య చేయబడింది. ఈ ఘటనలో హత్య చేసిన కన్నతండ్రి బానోతు నరేష్ ను కఠినంగా శిక్షించాలని, బానోత్ వసంత ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ హెచ్డీఎఫ్ సీ బ్యాంకు నుండి జెపిఎన్ నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కన్నతండ్రె కాలయముడై, కామాంధుడై తన కూతుర్ని కాటేస్తే సమాజం ఎటు పోతుందని ప్రశ్నించారు. మానవతా విలువలు మర్చిపోయి, మమతాను రాగాలను మంటగలిపి, సెల్ ఫోన్లో అశ్లీల వీడియోలకు బానిసై సొంత కూతురిపై అఘాయిత్యం చేయబోయిన ఒక తండ్రి, కూతురు అరవడంతో దగ్గర్లో ఉన్న పొదల్లోకి తీసుకెళ్లి బండరాయితో నెత్తి పగలగొట్టి చంపిన ఒక తండ్రి ఉదాంతం ఇది. ఇలాంటి సమాజం కోసమా ఆనాటి పోరాట యోధులు స్వాతంత్రం తీసుకొచ్చింది. ఏ మనిషి మనిషో ఏ మనిషి మృగమో తెలియని ప్రపంచంలో బతుకుతున్నాం. అనాది నుండి ఆడది మగవాడి చేతులో వివక్షకు గురవుతూనే ఉంది. భారత దేశంలో స్త్రీకి గౌరవం ఉంటదని చెప్పుకోవడంలోనే ఉంది చేతల్లో లేదు. ఎవడైతే ఏంటి ఆడపిల్లని అన్యాయంగా చంపేశాడు.




వాడిని కఠినంగా శిక్షించాలని ఇంకెవరు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నరసింహ, శేర్లింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ అందెల కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షులు భవాని, సరోజినమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, రుక్మిణి, మరియు బీసీ సంఘాల నాయకులు మహిళలు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బానోతు వసంత ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు...

## పర్మిషన్ లేకుండా ప్రారంభించిన శ్రీ చైతన్య విద్య సంస్థలను సీజ్ చేసిన మండల విద్యాధికారిలి

**టైమ్స్ ఆఫ్ వార్త ( జూన్ 19) వలిగొండ :**





మండల కేంద్రంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్ చేస్తు పాఠశాల ప్రారంభించిన శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసివేయలని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు లు మాట్లాడుతూ శ్రీ చైతన్య పేరు చెప్పి అమాయక తల్లిదండ్రులను మోసం చేసి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నారని,అడ్మిషన్ల కోసం బస్సులను అదేవిధంగా వాల్ రైటింగ్స్ రాస్తున్నారన్నారు, శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని గత 20 రోజుల క్రితమే జిల్లా విద్యాశాఖ అధికారీ డిఇఓ, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ దృష్టికి తీసుకువెళ్లి, వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు, విద్య అనేది అంగట్లో సరుకుగా మార్చి విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా ఇష్టానుసారంగా విద్యాసంస్థలను ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద లక్షల ఫీజులు తీసుకోవాలని చూస్తున్నారన్నారు,దీనిపై వెంటనే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేయగా మండల విద్యాధికారి ఎంఈఓ స్పందించి శ్రీచైతన్య స్కూలుకు వచ్చి పాఠశాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు . ఇది ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమని పర్మిషన్ లేని పాఠశాలలు నడిపితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయాలని, అదేవిధంగా పర్మిషన్ లేని పాఠశాలలకు అడ్మిషన్లు తీసుకోకుండా తల్లిదండ్రులు పిల్లలు ముందుగా జాగ్రత్తలు తీసుకొని, ఇలాంటి విద్యాసంస్థలను పర్మిషన్ ఇవ్వకుండా చూడాల్సిందిగా కోరారు. ఇలాంటి విద్యాసంస్థలకు పర్మిషన్ ఇస్తే సామాన్య ప్రజల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తారన్నారు,విద్యను వ్యాపారంగా చేసుకోవాలని చూస్తున్న ఈ శ్రీ చైతన్య విద్యాసంస్థలకు పర్మిషన్ ఇవ్వద్దని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ,మండల అధ్యక్షులు ఎండి,ఫర్దిన్, పట్టణ అధ్యక్షులు మైసొల్ల,నరేందర్, దుబ్బశివ, సాయి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఎంపీ ఈటెల రాజేందర్ కి ఘన సన్మానం...

**ఎంపీ ఈటెల కు అభినందనలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి అనంతరం, 20.06.2024న చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఈటెల రాజేందర్ కి బహుమానంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, కూకట్పల్లి డివిజన్ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చు రాజా ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**300 మంది పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ.. ముఖ్య అతిధులు గా ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి కే.పి.హెచ్.బి రమ్య గ్రౌండ్స్ వద్ద గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చు రాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి లు ముఖ్యఅతిధులుగా పాల్గొని బారీ కేక్ ను కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుబాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుమారు 300 మందికి భోజన ప్యాకెట్లను అందించారు. వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ యువ నేత బావి భారత ప్రధాని లోక్ సభ నాయకులు రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు మరింతగా సేవలను అందిస్తూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు బచ్చు రాజా, రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పేదలకు భోజనం ప్యాకెట్లను అందించడం చాల సంతోషంగా ఉందని అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో బచ్చురాజ మరెన్నో సేవలు చేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, నళినీకాంత్, బచ్చు మల్లి, అప్పారావు, ఫనిందర్, బాబ్జి, నగేష్, రాము గౌడ్, కొండపల్లి నాగరాజ్, మని, లడ్డు, రంగ, మహిళా నాయకులు సంధ్య, సుందరి, లక్ష్మీ అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు...

## 65 ఐటీఐ లను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం

**తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని జెఎన్ టియూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్వాగతిస్తుంది..విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్...**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**





జెఎన్ టియూహెచ్ కూకట్ పల్లి లో జెఎన్ టియూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్,రాహుల్ నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ మధ్యన కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం బలోపితంకై కృషి చేసే నిర్ణయాలను చేయటాన్ని జె ఎన్టి యూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ హర్షం వ్యక్తం చేస్తుంది.టాటా టెక్నాలజీస్ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని 65 ఐటీఐ లను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దే నీర్ణయాన్ని జె ఎన్ టియూ ప్రొటెక్షన్ ఫోర్స్ స్వాగతిస్తుందని, అందులో భాగంగానే మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో భూమి పూజ నిర్వహిచి పనులు ప్రారంభించటం నిజంగా ఆనందదాయకమని, విద్యార్థులలోపల, వృత్తి విద్యాకోర్సుల విద్యార్థులు లోపల ముఖ్యంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ఆలోచన చేయటం విద్యార్థులకు శుభపరిణామమని,ప్రభుత్వం ప్రకటించినట్లు పాఠశాల ఫీజుల నియంత్రణ చట్టం,ఇంజనీరింగ్ బి కేటగిరీ సీట్లను ఆన్లైన్లో ఎంపిక చేసే విధంగా అడుగులు వేయాలని కోరారు, అదే విధంగా కనీసం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల.విద్యార్థులకు సైతం వివిధ రకాల పరిశ్రమలతో,వివిధ రకాల కంపెనీలతో ప్రత్యేకమైన ఏం ఓ యూ లు చేసుకోని,ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థులకు సైతం ఇండస్ట్రియల్ ఎక్స్పోజల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా యోజన చేయాలని కోరారు.ఈ కార్యక్రమలతో విధ్యార్థి నాయకులు శివకృష్ణ, గాదె పవన్,చందు,అనిష్, అర్జున్, రంజిత్, అరవింద్,బ్రహ్మం, ప్రేమ్, రామకృష్ణ, సందీప్ తదితులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
20-06-2023


# భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న
# నిరుపేదలకు న్యాయం చేయండి

### సీఎం రేవంత్ రెడ్డికి సిపిఐ నాయకుల విజ్ఞప్తి
### గుడిసె వాసులకు న్యాయం చేస్తామంటూ
### సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**



భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి గత 18 నెలలుగా భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలకు గుడిసెలు వేసుకున్న భూదాన్ భూమి వారికే చెందే విధంగా పేదలకు న్యాయం చేయాలంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,ముత్యాల యాదిరెడ్డిలు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డిని కలుసుకొని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలు ఎనిమిది వేల గుడిసెలు వేసుకుని వృద్ధులు చంటి పిల్లలతో పగలు రాత్రి కటిక చీకటిలో విష జంతువుల మధ్య కాలం గడుపుతున్నారని,సుమారు 400 మంది విద్యార్థులు గుడిసెల వద్ద నుండి పాఠశాలకు వెళ్తూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని, సొంతింటి కల సాకారం చేసుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తున్నా నిరుపేదల బాధలను గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సిపిఐ నాయకులు సీఎంకు విజ్ఞప్తి చేశారు, ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రెవెన్యూ,పోలీస్ అధికారులు కుమ్మక్కై భూదాన్ భూమిలో గుడిసెలను తొలగించి నిరుపేదలకు దక్కాల్సిన భూదాన భూములను భూస్వాములకు అప్పనంగా కట్టబెట్టేందుకు ఈనెల 13న భూదాన్ భూమిలోకి వచ్చి గుడిసెలు వేసుకున్న పేదలను భయభ్రాంతులకు గురి చేశారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సిపిఐ నాయకులు తీసుకువెళ్లారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు మంచినీరు విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. తాము చెప్పిన విషయాలన్నీ సావధానంగా విన్న సీఎం రేవంత్ రెడ్డి భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని సానుకూలంగా స్పందించడం జరిగిందని సిపిఐ నాయకులు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేదలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని సిపిఐ నాయకులు ఆశాభవం వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కేకులు,పండ్లు,బిస్కెట్లు,పెన్సిల్,లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరండ్ల నవీన్,బోధన్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు షేక్ పరాన్,మండల కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రెడ్డి,యాసడ రాజ్ కుమార్, స్వామిగౌడ్,మండల కిసాన్ కేత అధ్యక్షులు ఎక్కులూరి శివరామ ప్రసాద్, షోయబ్, అస్లాం,శేఖర్, రాములు, ఎడపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడపల్లి లో ఘనంగా రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎడపల్లి మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహిం చారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు, పెన్సిల్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరండ్ల నవీన్,బోధన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు షేక్ ఫారాన్, మండల కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రెడ్డి యాసాడ రాజ్ కుమార్ ,స్వామిగౌడ్ ,మండల కిసాన్ కేత అధ్యక్షులు ఎక్కులూరి శివరామ ప్రసాద్,షోయబ్ ఆస్లాం, రాములు,శేఖర్, పలువురు ఎడపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాల వ్యాపారం చేస్తున్న
# పాఠశాలల ముందు ఎన్ఎస్‌యుఐ ధర్నా

### పాఠశాలలలోని పుస్తకాల స్టోర్ రూమ్లను సీజ్ చేసిన ఎంఈఓ

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**





వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు లాభాపేక్ష లేకుండా నో ప్రాఫిట్ నో లాస్ ప్రాతిపదికన పుస్తకాలు హైకోర్టు 2016 లో ఉత్తర్వులు జారీ చేస్తే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నట్లుగా విద్యార్థులు కావలసిన పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫారం, శూస్, స్టేషనరీ లను ఆయా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విక్రయిస్తుండడంతో నిరసిస్తూ పాఠశాలల ముందు ధర్నాకు దిగారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారి, భువనగిరి మండల విద్యాధికారికి ఫిర్యాదు చేయగా, వారు రంగంలో దిగి చట్ట విరుద్ధంగా ఆయా పాఠశాలల ఆవరణాలలో విక్రయిస్తున్న పుస్తకాల స్టోర్ రూమ్లను సీజ్ చేశారు. ముందుగా పుస్తకాల తో పాటు విద్యార్థులు కావలసిన అన్నిటిని విక్రయిస్తున్న కార్పొరేట్ పాఠశాల గౌతం మోడల్ స్కూల్ పై డి ఈ ఓ చర్యలు చేపట్టగా, మోటేసరి ఉన్నత పాఠశాల, మదర్ తెరెసా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రెసిడెన్సి ఉన్నత పాఠశాల లతోపాటు ఇతర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్వహిస్తున్న ప్రైవేటు వ్యాపారం పై ఎన్ ఎస్ సి ఐ నాయకులు ఉద్యమించారు. 27 మే 2024న రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు మేరకు రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం లాభాపేక్ష లేకుండా కేవలం పాఠ్యపుస్తకాలను మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. కానీ కేవలం వ్యాపార దృక్పథంతో పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫారంలు, షూస్, టై, బెడ్లు స్టేషనరీ సామాగ్రిని అధిక రేట్లతో విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక రేట్లు బస్సులు చేస్తున్నట్లు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

అదేవిధంగా విద్యాహక్కు చట్టంపై వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. చట్టంలోని 121 సి సెక్షన్ ప్రకారము, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలతో పాటు, వివిధ ప్రాంతా ల్లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పేద విద్యార్థుల కు మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు 25 శాతం ఫ్రీ సీట్లను ఉచితంగా కేటాయించాల్సి ఉంటుంది, కానీ యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో పాఠశాల నిర్వహిస్తున్నారు తప్ప విద్యాహక్కు చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతి పాఠశాలలో విద్యాహక్కు చట్టం ప్రకారం ఇప్పటికైనా వివిధ ప్రైవేట్ కార్పొరేట్, పాఠశాలల యాజమాన్యాలు చట్టాలను ఉల్లగించి కేవలం వ్యాపార దృక్పథంతో పాఠశాలలను నిర్వ హిస్తామంటే విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకోవని, నిరవదిక ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**



బుధవారం కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు తో కలిసి అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు గాను జిల్లాలోని ఫర్టిలైజర్ షాపులను విస్తృతంగా తనిఖీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాల నాణ్యతను పరిశీలించడంతోపాటు విత్తన డీలర్ల లైసెన్స్‌లను జిల్లా, రెవెన్యూ స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ బృందంతో తనిఖీ చేసి నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ఫర్టిలైజర్ దుకాణ యజమానులు రికార్డులను సక్రమంగా నిర్వహించే విధంగా, రైతులు కొన్న విత్తనాలకు, ఎరువులకు రశీదులు అందించే విధంగా షాపు యజమానులు చర్యలు తీసుకునేలా అధికారులు విచారణ చేయాలని,ఫర్టిలైజర్ షాపు యజమానులు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విత్తన దుకాణాల్లో గడువు దాటిన బయో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ ప్యాకెట్లను గుర్తించి షాపు యజమానులపై కేసులు పెట్టాలని,ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైనందున జిల్లాలోని మండలాల్లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలాల్లో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పల్లీ విత్తనాలు, డి.ఏ.పి, యూరియా, కాంప్లెక్స్ ఎరువుల స్టాక్ పొజిషన్ పై నివేదికలు మండల అధికారుల ద్వారా పంపాలని,ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎ. ఈ.ఓ లు క్లస్టర్ ల వారీగా విత్తన షాపులను తనిఖీ చేసి విత్తనాల స్టాక్, ఎరువుల లభ్యతపై, పూర్తి నివేదికలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా అందజేయాలని, రైతులకు కాలానుగుణంగా ఎటువంటి పంటలు వేస్తే లాభాలు పొందుతారో అవగాహన కల్పించాలని అదేవిధంగా పీఎం కిసాన్ లబ్ధిదారుల ఈ కె వైసీ డాటాను పూర్తి చేయాలని, రైతు భీమాలో డెత్ రికార్డు, అందుకు సంబంధించిన పత్రాల ను అప్డేట్ చేసి పూర్తి చేయాలని ఏ.ఈ.ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎ. డి లు వివిధ మండలాల అగ్రికల్చర్ అధికారులు, అగ్రికల్చర్ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

### ఎంఆర్.పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ

**టైమ్స్ఆఫ్ వార్త-యాదాద్రి**



రాజ్యాంగ బద్ధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించినా రిజర్వేషన్లు ఎస్సిలలోని అన్ని ఉపకులాలకు జనభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని, అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడు బోసినా ఎంఆర్ పీఎస్ ఉద్యమం అవిర్భవించి జులై 7 నాటికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఈ సందర్భంగా వరంగల్ వేదికగా నిర్వహించబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎంఆర్ పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పిలుపినిచ్చారు. ఎంఆర్ పీఎస్ ఉద్యమం అవిర్భవించిన నాటి నుండి కేవాలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల సమస్యల మిద వృద్దులు, వికలాంగుల పెన్షన్ల పేంపు కోసం, గుండె జబ్బుల చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసిన పోరాటమే ఆరోగ్య శ్రీ కార్డు రూపకల్పనకు దారి తీసిందని అన్నారు. అలాగే జులై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతులో మాదిగ జాతి మొత్తం పాల్గొనాలని లింగస్వామి మాదిగ పిలుపినిచ్చారు.

## పాకిస్థాన్‌లో భారీ భూకంపం..15 మంది మృతి

పాకిస్థాన్‌లో బుధవారం తెల్లవారు జామున సంభవించిన భూకంపంలో ఇప్పటివరకు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్టు పాకిస్థాన్ విపత్తు నిర్వహణ అధికారులు తెలిపారు. రిక్టర్‌స్కేలుపై భూకంప తీవ్రత 5.7 గా నమోదైనట్టు పేర్కొన్నారు. అఫ్గానిస్థాన్ ఆగ్నేయ ప్రాంతంలో 98 కిమీ లోతున భూకంపం కేంద్రీకృతమైందని, దాని ప్రకంపనలు ఇస్లామాబాద్, రావల్పిండి, పెషావర్, స్వాత్, మలకండ్, నార్త్ వజ్రిస్థాన్, పారాచినార్, లోయర్ దిర్, హంగు, చార్‌సడ్డా, స్వాబి ప్రాంతాలకు విస్తరించాయని నేషనల్ సిస్మిక్ మోనిటరింగ్ సెంటర్ వెల్లడించింది. పలుచోట్ల భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. దాదాపు 200 మంది గాయపడినట్టు ఇప్పటివరకు సమాచారం. పాకిస్థాన్‌లో తరచుగా భూకంపాలు భౌగోళిక ఫలకల మార్పు కారణంగా సంభవిస్తుంటాయి. ఈ నెల మొదట్లో కరాచీలో 3.2 భూకంప తీవ్రతతో భూకంపం సంభవించింది. గత మే 2న 2.3 తీవ్రతతో గడాప్ టౌన్, కతోహార్, మలిర్ జిల్లా ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. మార్చి 13న రిక్టర్ స్కేలుపై తీవ్రత 5.3తో పంజాబ్, ఖైబర్‌ఫక్తుంక్వా ప్రావిన్స్‌ల్లో భూకంపం సంభవించింది. 2005లో భూకంపానికి 74 వేల మంది ప్రాణాలు కోల్పోయిన విషాదం తెలిసిందే.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9949189066



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 20-06-2023


## వికలాంగులకు బ్యాటరీ వాహనాల పంపిణీ

**వికలాంగులకు సేవ చేయడం అదృష్టం ఆనందంగా ఉంది**

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

వికలాంగులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా వికలాంగులకు బ్యాటరీ ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయడం, వికలాంగులకు సేవ చేయటం అదృష్టం, సంతృప్తికరం, ఆనందంగా ఉందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదలకు సేవ చేయటం తన ధ్యేయమని, వికలాంగులు బలహీనులు కారు. మానసిక ఆత్మవిశ్వాసంతో వారు తమ కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులకు బ్యాటరీ వాహనాలను ఎన్ఎస్ యుఐ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేసి వారికి అందించడం జరిగిందని ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్, సురేందర్ నాయక్, రాయపర్తి మండలం వికలాంగుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ బస్ స్టేషన్‌కు బెస్ట్ బస్ స్టేషన్ అవార్డు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

టీజీఎస్ఆర్ టి సి హైదరాబాద్ రీజినల్ పరిధిలో ఉన్న 14 బస్ డిపోల పరిధిలో కాచిగూడ బస్సు డిపోకు బెస్ట్ బస్ స్టేషన్ అవార్డు వరించింది. ఇబ్రహీంపట్నం లో నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,జి హెచ్ జెడ్,రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా బెస్ట్ బస్ స్టేషన్ అవార్డును కాచిగూడ బస్ డిపో మేనేజర్ రఘు అందుకున్నారు. ఈ సందర్భంగా డిఎం రఘు మాట్లాడుతూ కాచిగూడ బస్ డిపోకు బెస్ట్ బస్ స్టేషన్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టి ప్రతి స్కీమును ప్రయాణికులు సద్వినియోగం చేసుకునేలా తన వంతు కృషి చేస్తూ కాచిగూడ బస్ డిపోను మరింతగా తీర్చి దిద్దుతానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్, హయత్నగర్ సుచరిత,డిప్యూటీ రీజనల్ మేనేజర్, చార్మినార్ జగన్, 14 డిపోల మేనేజర్స్, సూపర్వైజర్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు, హెల్త్ వాలంటరీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలను వ్యాపార సంస్థలుగా మార్చుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవలసిన విద్యాసంస్థలు తమ విద్యాసంస్థలను వ్యాపార సంస్థలు మార్చి విద్యావ్యవస్థకి కళంకం తీసుకు వస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి శివకుమార్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హయత్ నగర్ మండలం ఆధ్వర్యంలో నోట్ బుక్స్, డ్రస్సులు,స్కూల్ బ్యాగులు విద్యార్థులకు విక్రయిస్తున్న కాకతీయ, గౌతమ్ స్కూల్స్ వద్దకు వెళ్లి విద్యాసంస్థ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్,బ్యాగ్స్ అమ్ముతున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలంటే ఆయన పాఠశాల ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.శివకుమార్, గ్యార క్రాంతి లు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు పాఠశాలలో నోటు బుక్స్ స్కూల్ బ్యాగ్స్ ఇతర స్టేషనరీ సంబంధించిన లావాదేవీలు జరపకూడదని ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చారని. ఇవేమీ పట్టించుకోని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ తమ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ నోటు బుక్స్ స్కూల్ డ్రెస్ లను అమ్ముతూ విద్యా వ్యాపారం చేసుకుంటున్నది. కాకతీయ పాఠశాల ఏలాంటి పర్మిషన్లు తీసుకోకుండా సెట్ బ్యాక్ లేని %+%o4 బిల్డింగ్ లో క్లాసులు బోధిస్తూ ఇస్తాను రాజ్యంగా వ్యవహరిస్తున్నది. మండల విద్యాధికారులు ఇలాంటి ప్రైవేటు స్కూళ్ల పైన ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎన్నిసార్లు చెప్పిన వినకుండా స్కూల్ యాజమాన్యాలతో లోపాయికార ఒప్పందం చేసుకొని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. హయత్ నగర్ మండల వ్యాప్తంగా ఫైర్ సేఫ్టీ లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు పూర్తి గాని భవనాలలో స్కూలు నడిపిస్తున్నటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ప్రైవేటు కార్పొరేటర్ స్కూల్స్ పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తూ, అవి సరిపోక పుస్తకాలు, డ్రెస్సులు , ట్రాన్స్పోర్ట్ పేరుతో తల్లితండ్రుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నది.విద్య హక్కు చట్టాన్ని పాటించని ఇలాంటి స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల జిల్లా వ్యాప్తంగా అనేక ఆందోళనలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ




కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసడెంట్ అరుణ్ కుమార్, వెంకటేష్ హయత్ నగర్ మండల నాయకులు బన్నీ, భాను,వెంకటేష్, లక్ష్మణ్, గణేష్, భరత్, నాగరాజు, ఉప్పేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలిల

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భీనీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ అధికారి, సి. డి.పి.ఓ లు, సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలని అన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్స్ యాక్టివిటీస్‌లో పిల్లలు ఆట పాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. అంగన్‌వాడీకేంద్రాల్లో పంపిణీ చేసే కోడిగుడ్లు నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవాలని తెలిపారు. పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని టీచర్లకు సూచించారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలను తెలియజేయాలని తెలిపారు. పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షకణతో ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షక ణ తో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ప్రతి ఒక్క అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీలు నిర్వహించాలని, అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సి.డి.పి.ఓ.లు, అంగన్ వాడీ సూపర్వైజర్స్, పాల్గొన్నారు

## నాగార్జున కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలంటూ స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలసి జిఎం,ఏఈ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరిగింది. అనంతరం నాగార్జున కాలనీ,క్రిస్టియన్స్ కాలనీలో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్ల పనులను కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి స్వయంగా పరిశీలించి సీసీ రోడ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆయన సూచించారు.

## బొక్క నరసింహారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పసునూరి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి,ఏబీ ఎం రాజ్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, సత్తయ్య, గోలి శ్రీనివాస్ రెడ్డి,శ్యామ్ సుందర్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, సుధాకర్, భాస్కర్, వీరేశం, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొని బొక్క నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొక్క నరసింహారెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## భువనగిరి మున్సిపల్ అధికారుల కనుసన్నాలలో

# జోరుగా అక్రమ నిర్మాణాలు

**వత్తాసు పలుకుతున్న రాజకీయ పార్టీల నాయకులు**

**హైదరాబాద్ వరంగల్ జాతీయ భువనగిరి చెరువు కట్ట యుటర్న్ రహదారి భూ ఆక్రమణ**

**నామమాత్రంగా నోటీసులు ఇస్తాం మీ పని మీరు చేసుకోండి అంటున్న అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై పుంఖాను పుంకాలుగా వార్తా కథనాలు పత్రికలలో ప్రచురితమౌతున్న అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని తాము చర్యలు చేపట్టమన్నట్లు వ్యవహరిస్తున్న తీరుపై పట్టణ ప్రజలు ఆశ్చర్యచకుతులవుతునారు.. వివరాలోకి వెళితే హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదపై గల భవనగిరి పెద్ద చెరువు పక్కన జాతీయ రహదారిని అనుసంధానం చేసే బైపాస్ రోడ్డు ఉంటుంది. జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఆ భూముల యజమానులనుండి భూసేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించారు. తదనంతరం హనుమకొండ నుంచి వచ్చే వాహనాలు భువనగిరి పట్టణం లోకి ప్రవేశించేందుకు భవనగిరి పెద్ద చెరువు కథ సమీపాన యూ టర్న్ ఇచ్చారు. పెద్ద పెద్ద వాహనాలతో పాటు, 40 ఫీట్ల కంటైనర్ల తో పాటు పలు వాహనాలు యూటర్న్ తీసుకోవడానికి కావలసిన స్థలాన్ని నేషనల్ హైవే అథారిటీ ఆ భూమిని చనువు చేయకుండా రాళ్ళ రప్పలతో కూడి ఉండెను. అదే అదునుగా చట్ట విరుద్ధంగా జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ చట్టం ద్వారా భూములు ఇచ్చినవారు అక్రమంగా ప్రైవేటు వ్యక్తికి 130 గజాలు చనువు చేసి చట్ట విరుద్ధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సదరు వ్యక్తి ఈ కొనుగోలు చేసిన ప్లాట్ పై నిర్మాణం చేపట్టాలంటే ముందుగా నేషనల్ హైవే అథారిటీ నుండి నో అబ్జెక్షన్ లెటర్ ను మున్సిపల్ అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. అంతేగాక వాణిజ్య భవన నిర్మాణం కోసం మున్సిపల్ చట్టంలో రూపొందించిన లేఔట్స్ రూల్స్ ప్రకారం, సంబంధిత రెవెన్యూ అధికారుల నుండి వ్యవసాయ భూములు వ్యవసాయ తర భూములుగా మార్చుతూ అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే నేషనల్ హైవే సంబంధించిన భూమిని ప్లాట్ కొనుగోలు చేసిన సదరు వ్యక్తి అక్రమంగా కమర్షియల్ భవన నిర్మాణం చేపట్టగా భువనగిరి మున్సిపల్ అధికారులు గతంలో




అడ్డుకున్న సంగతి తెలిసిందే.. కొందరు రాజకీయ నేతలు అక్రమ నిర్మాణం చేపట్టే వ్యక్తికి వత్తాసు పలుకుతూ లాక్కోచ్చిన సామానులను అక్రమ నిర్మాణం చేపట్టుతున్న మేస్త్రికి తిరిగి ఇవ్వడం ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటనతో ఆ వ్యక్తి దర్జాగా 4 మడిగేలా నిర్మాణంతో పాటు కొనుగోలు చేయని నేషనల్ హైవే భూమిలో మెట్లు వేసుకోవడానికి 10 ఫీట్ల భూమిని ఆక్రమించుకొని నిర్మాణం చేపడుతున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి వచ్చిన చర్యలు చేపట్టకపోవడం విచిత్రంగా ఉందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గంజి ప్రాంతంలో ఒక పేద కుటుంభానికి చెందిన చిన్న డబ్బా వేసుకొని జీవనోపాధి గడుపుతున్న సందర్భంగా నాయకులు ఫిర్యాదు మేరకు ఆగమేఘాల మీద జెసిపి, ట్రాక్టరు సగటున స్థలానికి తీసుకొచ్చి ఆ పేద కుటుంబం ఎంతగా వేడుకున్న ఆ డబ్బాన్ తొలగించి వారి ప్రతాపాన్ని చూపారని గంజ్ ప్రాంతవాసులు వాపోతున్నారు. కానీ బహిరంగ%శీ%గా వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి, బైపాస్ రోడ్డు మధ్యలో అనుమతులు లేని అక్రమ నిర్మాణం చేపడుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలి ఇలాగే కొనసాగితే అక్రమ నిర్మాణాలతో భువనగిరి జిల్లా కేంద్రం విరాజిల్లా బోనన్నదని అభిప్రాయపడుతున్నారు.

## గుండెపోటుతో హోంగార్డ్ రాములు మృతి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గుండెపోటుతో హోంగార్డ్ మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పోలీస్ స్టేషన్లో హోంగార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న రాయపురపు రాములు(54) బుధవారం మధ్యాహ్నం విధుల అనంతరం ఇల్లందలోని ఇంటికి చేరుకుని, తన పొలం (చెలక) వద్దకు వెళ్తానని కుటుంబ సభ్యులకు తెలిపి వెళ్ళాడు. కొంతసమయం తరువాత గుండెదగ్గర నొప్పిగా ఉందని, కట్ర్యాల శివారు ప్రాంతంలో ఉన్నానని కొడుకు అనిల్ కు ఫోన్ చేసి తెలుపగా, అనిల్ సంఘటన స్థలానికి చేరుకుని, గుండెనొప్పితో బాధపడుతున్న తండ్రిని చూసి, 108 అంబులెన్స్ లో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి, రాములు మృతి చెందాడని నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రాములు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## యుజిసి నెట్ పరీక్ష రద్దు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా మంగళవారంనాడు నిర్వహించిన యుజిసినెట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజె న్సీ (ఎన్‌టిఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు గుర్తించామని, పరీక్షలో నిర్వహణలో పారదర్శకతకు కట్టుబడుతూ ఈ నిర్ణయం తీసుకున్నామని బుధవారంనాడు కేంద్ర విద్యాశాఖ ఒ క ప్రకటనలో పేర్కొంది. అవకతవకలపై సిబిఐ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపింది. అక్రమా లు నిగ్గు తేల్చాలని సైబర్ క్రైమ్ విభాగానికి ఫి ర్యాదు చేసినట్లు వివరించింది. పరీక్షను త్వర లో తిరిగి నిర్వహించనున్నట్లు పేర్కొంది. పరీక్షల్లో ఎలాంటి అక్రమాలను ఉపేక్షించేది లేద ని కేంద్రం స్పష్టం చేసింది. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం 83 సబ్జెక్టులలో మంగళవారం రెండు సెషన్లలో యుజిసి నెట్ పరీక్ష జరిగింది.దేశవ్యాప్తంగా317 నగరాలలో 120 5 పరీక్షా కేంద్రాలలో జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 11,21,225 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో నెట్ పరీక్షను ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన ప్రభుత్వం ఈ సారి పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నిర్వహించిం ది. ఇప్పటికే ఎన్‌టిఎ ఆ ధ్వర్యంలోనే నిర్వహించిన నీట్ పరీక్షపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో తాజాగా నెట్ పరీక్షలోనూ అవకతవకలు వెలుగుచూడడం సంచలనం సృష్టిస్తోం ది. ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

TIMES OF VARTHA (20-06-24)Ff_times of varha main (13-2).qxd 6/20/2024 9:33 AM Page 8





## ఘనంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జన్మదిన వేడుకలు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయిపేట 42వ డివిజన్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో బుధవారం బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు 66వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు బిజెపి 42వ డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం రంగసాయిపేట మెయిన్ రోడ్ లో కేక్ కట్ చేసి బాటాసారులకు కేకు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బక్కి రంజిత్, ఆరె కార్తీక్, షేర్ల అనిల్ కుమార్, కర్నే రవీందర్, ఆకుతోట రాజు, కర్నే వాసు, చాపల నాగరాజు, బైరిశెట్టి రాజేష్, ఇమ్మడిశెట్టి కిషన్, పెద్దపెల్లి బిక్షపతి, కర్నే వరుణ్, ఉమేష్, బిజెపి మహిళా నాయకురాలు కత్తి సోనీ, పాఠశాల ఉపాధ్యాయులు డి.శారద, పి.ఉష, టీ.జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### 41వ డివిజన్ లో...

బీజేపీ 41వ డివిజన్ అధ్యక్షుడు కర్నే వాసు ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కర్నే వరుణ్, గందె మమత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## గ్రీష్మితను సన్మానించిన వీరభద్ర సంఘ సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో బుధవారం వీరభద్ర పరపతి సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఇటీవల నీట్ లో ప్రతిభ కనబరిచిన చిరంజీవి దామెరకొండ గ్రీష్మితను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘ అధ్యక్షులు బి.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ... మునుముందు చిన్నారి గ్రీష్మిత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సంఘ సభ్యులు గ్రీష్మితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో పరపతి సంఘం అధ్యక్షుడు బక్కి వీర సాయిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె మల్లేశం, ఉపాధ్యక్షులు బక్కి సత్యం, ఆరే రవీందర్, సహాయ కార్యదర్శి బక్కి వేణు, బక్కీ రవీందర్, కోశాధికారి బక్కి శ్రీధర్, దామేరకొండ నిరంజన్, కార్యవర్గ సభ్యులు ఆకుల కృష్ణ, ఆరే కార్తీక్, మునుకుంట్ల శ్యాం పాల్గొని, అభినందించారు.

# స్త్రీ శక్తిని చాటుతున్న వర్ధన్నపేట మహిళలు

ఏపిపిసి, స్టిచ్చింగ్ సెంటర్లు, మార్కెటింగ్ లో జిల్లాకే ఆదర్శం

ఏపీఎం, ఎమ్మెస్ ప్రతినిధులను సన్మానించిన డిఆర్డిఓ

సీసీలు, వివోఏలను ప్రశంసించిన డిఆర్డిఓ కౌసల్య దేవి






టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణ, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్లతోపాటు మార్కెటింగ్ రంగాల్లో వర్ధన్నపేట మండల సమైక్య ప్రతినిధులు స్త్రీ శక్తిగా ఎదిగి జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యదేవి అన్నారు. బుధవారం డిఆర్డిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో మండల సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, ఏపీఎం వేణు నేతృత్వంలో మండలంలోని ల్యాబర్తి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సునీత పాఠశాల అభివృద్ధి పనులను జిల్లాలో మొట్టమొదటిగా పూర్తి చేయడమే కాకుండా, వారిద్దరి పిల్లలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి, జిల్లాకే ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్లలో స్కూలు యూనిఫామ్ కుట్టించి గడువులోపే అందించుటలో వర్ధన్నపేట ఐదో స్థానంలో నిలిచిందన్నారు. అంతేకాకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం అన్ని రంగాలలో స్త్రీ శక్తిగా మారి తమ ప్రతిభను చాటుతున్న మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, ఏపీఎం వేణు, ల్యాబర్తి అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ సునితలను డిఆర్డిఓ కౌసల్యదేవితో పాటు అడిషనల్ డిఆర్డిఓ డిపీఎంలు వేరువేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఏడిఆర్డిఓ రేణుకా దేవి, డిపిఎంలు దయాకర్, భవాని, అనిత, ఏపీఎంలు ధర్మేందర్, సుధాకర్, శ్రీనివాస్, సీసీలు గోలి కొమురయ్య, మంజుల, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనలో ప్రభుత్వ బ్యాంకులు వెనుకంజ

(మొదటి పేజీ తరువాయి)..




రాష్ట్రంలో, దేశంలో అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నది ఈ రంగమే అని వివరించారు. బలహీన వర్గాలకు రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమాగ్రాభివృద్ధి సాధిస్తుందన్నారు. సబ్సిడీ పథకాలకు సంబంధించి ప్రభుత్వం తన వాటాను విడుదల చేస్తున్న బ్యాంకర్లు సహకరించడం లేదని సాధారణంగా బ్యాంకర్లు మంజూరులు ఇచ్చినప్పటికీ సబ్సిడీ మొత్తం విడుదలలో జాప్యం జరుగుతుంది కానీ రాష్ట్రంలో ఎందుకు వ్యతిరేకంగా పరిస్థితి కనిపిస్తుందన్నారు. రుణాల విషయంలో ప్రైవేట్ బ్యాంకులు లక్ష్యాలు సాధిస్తున్నప్పటికీ, జాతీయ బ్యాంకులు వెనుకంజ లో ఉంటున్నాయి, జాతీయ బ్యాంకుల బ్రాంచీల సంఖ్య తగ్గడం సరే అయింది కాదన్నారు. జాతీయ, గ్రామీణ బ్యాంకులు విస్తృతంగా బ్రాండ్ ఇమేజ్ ని ప్రచారం చేసుకోవాలన్నారు. పోల్చి చూస్తే ఈ మధ్యకాలంలో జనం ఎక్కువగా ప్రైవేటు బ్యాంకుల వైపు వెళుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఇందుకుగాను ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఐదేళ్లపాటు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు అందుబాటులో ఉంది. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్రంలో కొత్త విద్యుత్ పాలసీని అందుబాటులోకి తీసుకు వస్తున్నట్టు వివరించారు. రుణాలు పెంచడంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది, రాష్ట్రంలో పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వండి రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలిపారు.

## పటాన్ చెరులో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ

టైమ్స్ఆఫ్ వార్త-పటాన్చెరువు:




కాంగ్రెస్ జాతీయ నాయకులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పటాన్ చెరు పట్టణంలో మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిలుగా దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై, కేక్ కట్టింగ్ చేసి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జన్మించిన ప్రతీ ఒక్క బిడ్డలకు రూ.10,000 రూపాయల చెక్కులను నీలం మధు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం బ్రిడ్జి వద్ద బుదవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖాలీద్ (36) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.ఖాలీద్ నిజామాబాద్ నుండి తన స్వగ్రామమైన బోధన్ రాకాసి పేట్ కు వెళ్తున్న క్రమంలో ఎడపల్లి మండల కేంద్రంలో గల బ్రిడ్జి వద్ద బైక్ ను ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఖాలీద్ బైక్ ను ఢీ కొట్టింది. దీంతో ఖాలీద్ అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన ఎడపల్లి పోలీసులు సంఘటనా స్తలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వరి మద్దతు ధర పెంపు

ఎప్పుడూ రైతాంగ ప్రయోజనాల కోణంలోనే వ్యవహరిస్తుందన్నారు. ఇప్పుడు పెంచిన ధరలతో వరి, ఇతర ప్రధాన పంటల రైతుకు వెన్నుదన్ను అవుతుందని మంత్రి వివరించారు. గత ఏడాది ఖరీఫ్ కాలంతో పోలిస్తే రైతాంగానికి మొత్తం మీద రూ 35000 కోట్ల మేర ప్రయోజనం కల్గుతుందని ఆయన అధికారిక లెక్కలు వెల్లడించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ 3.0 కేబినెట్ తొలి భేటీ ఇదే . బుధవారం జరిగిన మంత్రి మండలి ఎక్కువగా రైతాంగ విషయాలపై దృష్టి సారించినట్లు తెలియచేయడానికి యత్నించింది. 2024 2025 ఖరీఫ్ పంట మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఈ పెంపుదల ప్రకటించారు. ఇప్పటికే అదనపు బియ్యం నిల్వల విషయంపై కేంద్రం నిర్ణయం జాప్యంలో ఉంది. అయితే వరి పండించే మహారాష్ట్ర, జార□ండ్, హర్యానా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ ధాన్యం మద్దతు ధర పెంచినట్లు వెల్లడైంది. వ్యవసాయ సాగు, ధరల కమిషన్ (సిఎసిపి) సిఫార్సుల మేరకు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని కనీస మద్దతు ధరలను పెంచినట్లు మంత్రి తెలిపారు.

ఎంఎస్‌పి అనేది సాగు వ్యయంతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం అధికంగా ఉండాలనేదే మోడీ ప్రభుత్వ ఆలోచనా విధానం అని 2018 కేంద్ర బడ్జెట్‌లో కూడా ఈ పాలసీని స్పష్టం చేశారని తెలిపారు. చట్టబద్ధమైన మద్దతు ధరల ఖరారు అనేది రైతాంగ చిరకాల డిమాండ్‌గా ఉంది. దీనికోసమే ఉద్యమాలు సాగాయి. రైతులకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో ఇప్పటి నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి వివరించారు. ఖరీఫ్ సీజన్ ఆరంభ దశలో తొలిసారిగా భేటీ అయిన కేబినెట్‌లో ఈ నిర్ణయాలు ఖరారు అయ్యాయని చెప్పారు. కేబినెట్ భేటీలో మరికొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నారు.

### మహారాష్ట్ర వాఢావన్‌లో గ్రీన్‌ఫీల్డ్ మేజర్ పోర్టు

మహారాష్ట్రలోని వాఢావన్‌లో వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే రీతిలో గ్రీన్‌ఫీల్డ్ డీప్ డ్రాఫ్ట్ మేజర్ పోర్టు అభివృద్ధికి రూ 76,200 కోట్ల కేటాయింపుల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. నిర్మాణ బాధ్యతలను వివిపిఎల్ కంపెనీకి అప్పగించారు. ఇటువంటి పోర్టు ప్రపంచంలో పది అగ్రస్థాయి ప్రామాణిక పోర్టులలో ఒక్కటిగా ఉంటుంది. వారణాసి ఎయిర్‌పోర్టు అభివృద్ధికి రూ 2869 కోట్లు కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఇల్లందలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎద్దు సత్యనారాయణ, పోషాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.... దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని, దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సుమారు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి దేశ భవిష్యత్తును మార్చి యువతను సరైన దిశలో మళ్లించిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ డబ్బులు విడుదల చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కానీ 2019వరకు పాస్ బుక్కులు ఉన్న వారికి మాత్రమే డబ్బులు జమ చేస్తూ 5సంవత్సరాలుగా కొత్త పాస్ బుక్కులు చేయించుకున్న వారికి పంగ నామాలు పెట్టారని అన్నారు. నిజంగా ప్రధాని మోడీకి రైతులపై ప్రేమ ఉంటే పాసుబుక్కు కలిగిన ప్రతి రైతుకు డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బర్ల బాబు, మరుపట్ల సాయికుమార్, మైదం బుచ్చిమల్లు, ఎద్దు రాజు, సమ్మెట రాజు, లెల్లెల యాకదర్శనం, మల్లెపాక సాయిలు, ఇద్దయ్య, రంగు సంతోష్, జోగుల పరుశరాములు, ఏలియా, తాటికాయల రాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులే ఎజెండాగా రేపు కేబినెట్ భేటీ



**హైదరాబాద్ :** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం శుక్రవారం(జూన్ 21) సాయంత్రం 4 గంటలకు స చివాలయంలో జరగనున్నది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలపై చర్చించే అవకాశం ఉంది. పంటల బీమా అర్హతలపై మంత్రుల బృందం చర్చించనున్నారని సమాచారం. బడ్జెట్ సమావేశాలు, రాష్ట్ర కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంపై కేబినెట్‌లో చర్చించనున్నట్లు తెలుస్తోంది. దాం తో పాటు ధాన్యానికి రూ.500 బోనస్, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం, ఉ ద్యానపంటల సాగుకు ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణపై మంత్రివర్గ సమావేశం లో చర్చించనున్నట్లు తెలిసింది. అదేవిధంగా సాగునీటి రంగానికి ప్రాధాన్యం, ప్రాజెక్టుల సత్వర పూర్తి అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. అలాగే విద్యాకమిషన్, వ్యవసాయ కమిషన్ల ఏర్పాటుపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066